రాగం : | తాళం : | గానం :
రచన : వి. శశికళా స్వామి | సంగీతం : కె. రామాచారి

# 78. హేభారతి

**ప ||** హే భారత జననీ వీర ధీర చరితులతో వెలిగే ధరణీ

వందనం జననీ మము చల్లగ కాచీ దీవించమ్మా జననీ || హేభారతి ||

**చ || 1** నాల్గు వేదములే నాల్గు దిక్కుల నీ ఖ్యాతిని ప్రసరించగ

ఐక్యతతో ఆ ఖ్యాతిని పెంచి విశ్వమంతటా చాటేము || హేభారతి ||

**చ || 2** హిమనగమే నీ మేలి ముసుగుగా సాగరమే పారాణిగా

పచ్చని పైరులే పసిడి చీరగా జగతిని సిరులొలికించేవు || హేభారతి ||

**చ || 3** మానవత్వమే దానవత్వమై చెలరేగే, ఈ లోకంలో

ప్రేమను పంచి శాంతిని పెంచీ స్వర్గసీమగా మలిచేమూ || హేభారతి ||